


మర్రి ఆకుపై 'వటపత్రశాయి'గా నరసింహుడు..

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 22 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 05

చందంపేట మండలం

# అభివృద్ధిలో ముందా... వెనకా?

## అభివృద్ధి చెందేది ఎప్పుడు !



**ప్రజాపక్షం/చందంపేట :** నల్లగొండ జిల్లా చందంపేట మండలం అభివృద్ధిలో , వెనుకబడిన మండలంగా నల్లగొండ జిల్లాలో చెప్పబడేది మొట్ట మొదటి మండలం చందంపేట అని అభివృద్ధిలో ఎప్పుడు ముందుకు వెళుతుందని చెప్పలేని పరిస్థితి మండలానికి ఉన్నదని మండలం చూట్టూ గుట్టల ప్రాంతాల గ్రామాలు ఉన్నప్పటికి అభివృద్ధిలో ఎక్కడ ముందుకెళ్లడం లేదు... ఉమ్మడం ఆంధ్ర రాష్ట్రం నుండి ఇప్పటి తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటికి అభివృద్ధిలో మండలం వెనుక ఉన్నదని ఎన్నో ప్రభుత్వాలు మారిన అభివృద్ధి చేస్తామని చెప్పడమే తప్పా చేసిందేమిలేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. రాజకీయ నాయకులకు, అధికారులకు మండలం గురించి తెలిసిన ఇప్పటికి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి ముందుకు రావడం లేదు. మండల పరిధిలోని పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు ఇప్పటికి రోడ్డుకు నోచుకోలేకపోయాయి. రోజు ప్రయాణికులు, వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గుంతల రోడ్లలో ప్రయాణాలు సాగిస్తున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోజు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటు పాఠశాలలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాలలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు రావాలంటేకూడా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరిగితే సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండకు రావాల్సిందే అని ప్రజలు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న వెనుకబడిన మండలంగానే చందంపేట మండలాన్ని చెప్పుకుంటూ ఉంటున్నారా తప్ప అభివృద్ధి దిశగా మండలాన్ని ముందుకు తీసుకువెళ్దామని అటు ప్రభుత్వాలు, ఇటు రాజకీయ నాయకులు, అధికారులు మాత్రం పట్టించుకునే పరిస్థితులు కనబడటం లేదు. ఇప్పటి వరకు ఎంతో మంది నాయకులు వచ్చిన పెద్ద ఆసుపత్రిని కాని, పాఠశాలను కాని రవాణా సౌకర్యాన్ని కాని ఏర్పాటు చేయకపోవడం దారుణం అని, మండలంలో పూరాతన కాలం నాటి ఎన్నో ఆలయాలు ఉన్నప్పటికి ఇప్పటికి ఆలయాలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక శివరాత్రి, ఏకాదశి పర్వదినాలలో భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చందంపేట మండలంలో సాగర్ బ్యాక్ వాటర్ వైజాగ్ కాలనీ పర్యటక ప్రాంతంగా ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పర్యటకులు రావడానికి కూడా విముకత చూపుతున్నారు. ఇప్పటికి గుట్టల ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ అందక పోవడం ఈ మోడ్రన్ యుగంలో విద్దూరంగా మారింది. కనీసం సిగ్నల్స్ లేక రేషన్ బియ్యం కూడా తీసుకోలేని పరిస్థితి చందంపేట మండల ప్రాంత ప్రజల దౌర్భగ్యంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంప్యూటర్ యుగం అని చెప్పుకునే నేటి రోజుల్లో చందంపేట మండలంలో కనీసం సెల్ సిగ్నల్స్ కూడా లేక ప్రతి ఒక్కదానికి వెనుకబడే ఉన్నారని ఇంకా ఎన్ని ఎళ్లకు మండల ప్రజలు అభివృద్ధికి నోచుకుంటారో అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గం వెనుకబడిన దేవరకొండకు మంత్రి పదవి ఇస్తే నన్నా అభివృద్ధి చెందుతుందని ఎంతో మంది ఆశాభావంగా ఉన్నారు. ఉమ్మడి చందంపేట మండలంలో చెంచు వాసులు, లంబాడి వాసులు వెనుకబడిన కులాలు ఉన్నప్పటికి పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వేసవికాలం వస్తే బతుకుతెరువు కోసం మరోక రాష్ట్రానికి వెళ్ళాల్సి వస్తుందని, విద్యార్థులు మరోక చోటుకు వెళితే తప్ప చదువుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన చందంపేట మండలంలోని గ్రామాలను దృష్టిలో పెట్టుకొని అన్ని సౌకర్యాలను కల్పించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా ప్రొత్సహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# ఎత్తు డివైడర్‌తో ఇబ్బందులు

## అధికారులు పట్టించుకోవాలని వేడుకలు



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి రోడ్డులో బెజ్జికల్ కువెళ్లే మూలమలుపు వద్ద నిర్మించిన సిసి రోడ్డును ఎక్కడానికి వాహనదారులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. బెజ్జికల్ మూలమలుపు వద్ద నిర్మించిన డివైడర్ చాలా ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడే ప్రమాదకరమే న మూలమలుపు ఉండటంతో పాటు ఈ రోడ్డుపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పశు వైద్యశాల ఉండటంవల్ల రోడ్డు ఎత్తుగా ఉండి వాహనాలు సరిగా పైకి ఎక్కకపోవడం వల్ల వెనుకకు వచ్చి ఆవులు గేదెలను సైతం ఢీకొడుతున్నాయి. ఈ మూలమలుపు నుంచి త్రిపురాల చెరువు వరకు ఉన్న బెజికల్ రోడ్డు కూడా నిర్మాణాలు భగీరథ పైప్ లైన్ తవీ సరిగ్గా పూర్చక పోవడం వల్ల గుంతలుగా మారా యి. ఈ రహదారి గుండా వచ్చి రైతుల ధాన్యం ట్రాక్టర్లు కూడా పైకి ఎక్కే పరిస్థితి లేకపోవడంతో ఇక్కడ రైతుల ధాన్యం ట్రాక్టర్లను మర్రిగూడెం చెన్నై పాలెం మీదుగా తీసుకెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు లు స్పం దించి ప్రమాదకరంగా మూలమలుపు వద్ద ఉన్న సిసి రోడ్డును ఎక్కడానికి తగిన ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

**రోడ్డు ఎక్కాలంటే భయంగా ఉంది : కిలారి సైదులు బెజ్జికల్**

త్రిపురారం చెరువు బ్రిడ్జి నుంచి రోడ్డు అద్వానంగా మారింది. మండల కేంద్రంలో సిసి రోడ్ నిర్మాణంలో బెజ్జి కల్ వెళ్లే రోడ్డు కిందికి వెళ్లడంతో గుంతగా మారింది బెజిటల్ నుంచి మండల కేంద్రానికి రోడ్డు ఎక్కాలంటే అవస్థలు పడుతున్నారు పక్కనే గుంత కూడా ఉంది.అధికారులు పట్టించుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# వేగంగా భూసేకరణ పనులు

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లాలో నిర్మించతలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావల్సిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, టిజి ఐఐసి, రైల్వే శాఖ, పంచాయితీరాజ్ అధికారులతో భూసేకరణ పనులపై వెబెక్స్ కాన్ఫరన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, సూర్యాపేట ఆర్‌డిఒ వేణు మాధవ్, సూపరింటెండెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పేలుళ్లలో మృతిచెందిన పవన్ కుటుంబానికి రూ. 80 లక్షల పరిహారం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భారీ పేలుడు మంటల్లో కాలి మృతిచెందిన బాధిత కుటుంబానికి కంపెనీ యజమాన్యం రూ.80 లక్షల పరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెంలోని విజె సాయి కెమ్ ఫార్మా కంపెనీలో కార్మికుల భద్రత ప్రమాణాలు లేని కారణంగా సీనియర్ కెమిస్ట్ దార పవన్ శుక్రవారం ప్రమాదవశాత్తు భారీ రసాయన పేలుడు మంటల్లో కాలి మృతి చెందిన సంఘటన తెలిసిందే. సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలు ఎలాంటి సేఫ్టీ మేజర్స్ లేకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని ఫలితంగానే పవన్ అగ్ని ప్రమాదంలో చనిపోయాడని ఇలాంటి ఘటనలను నివారించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.కోటి డిమాండ్‌తో ధర్నాకు దిగగా దిగివచ్చిన యజమాన్యం పవన్ కుటుంబానికి రూ.80 లక్షల నష్టపరిహారాన్ని ఇస్తూ ప్రతినెల రూ.10 వేలు అందేలా హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. ధర్నా కార్యక్రమం లో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, పోచంపల్లి పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ధర్నాలో పాల్గొన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సీఐ రాములు,ఎస్సై భాస్కర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.

# ఇసుక అక్రమ రవాణా కేసు నమోదు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల పరిధిలోని డిరేపాక గ్రామ శివారులోని మూసీ నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి ఆ గ్రామానికి చెందిన లోడంగి శ్రీకాంత్, ముక్కముల మల్లేష్, కన్నాస్వామి అను వారి నుండి 3 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.



## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొంతగాని రాజారమేష్ గౌడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురం నర్సింహారెడ్డి, తండు వెంకన్నగౌడ్, లక్ష్మ ణ్, లింగం మధు, రమేష్‌రెడ్డి, శంకర్, నరేష్, వెంకటరెడ్డి, వెంకటేష్, రమేష్, తండు నరేష్‌కుమార్, సందీప్, నాగరాజు, శ్యామ్ పాల్గొన్నారు.

## ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సతీష్ మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా శనివారం మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సతీష్ మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో దాత పోలిశెట్టి జనార్ధన్‌రావు కవిత దంపతులు విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులు పట్టు దలతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, సభ్యులు అమరవరపు గోపి, మహేష్ పాల్గొన్నారు.

## యథావిధిగా ప్రజావాణి

**ప్రజాపక్షం/యాదాద్రి :** సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ'23.02.2026న సోమవారం నిర్వహించే గ్రీవెన్స్(ప్రజావాణి) కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజల సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.

## 27 వరకు పత్తి కొనుగోలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సిసిఐ వారు ఈనెల 27వ తేదీ వరకు రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేసేందుకు గడువు పొడిగించినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి కె నాగేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి రైతులు యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించుకోవాలని కోరారు. సిసిఐ ఈనెల 20వరకు కొనుగోలు చేస్తామని గతంలో పేర్కొనగా రైతుల కోరిక మేరకు ఈనెల 27 వరకు గడువు పొడిగించినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అరెస్టులకు భయపడం

**ప్రజాపక్షం/వేములపల్లి:** గాంధీ భవన్ ముట్టడికి వెళ్తున్న బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయ డం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు పెదమం భరత్ అన్నా రు. ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్ర పంచ దేశాల ముందు భారతదేశన్నీ అవమాన పడేలా చేసినందుకు నిరసనగా గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన బిజెపి ఆదేశాల మేరకు శనివారం గాంధీ భవన్ కు వెళ్తున్న నాయకులను అక్రమ అరెస్టు సరికాదన్నారు.

## నామమాత్రంగా సామాజిక తనిఖీ

**ప్రజాపక్షం/త్రిపురారం :** మండల కేంద్రంలోని రైతు వేదికలో 2024/25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ శనివారం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమానికి డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి హాజరై పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024/25 సంవత్సరానికి సంబంధించిన రూ. 4 కోట్లు 28 లక్షలు 57 వేల విలువైన పనులపై 32 గ్రామ పంచాయతీలలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో సుమారు రూ. 2 లక్షల రికవరీ జరిగినట్లు వెల్లడించారు. రికార్డుల నిర్వహణలో లోపాలు కనిపించాయని, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు ఉపాధి హామీ పథకం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న రికార్డులను పరిశీలించి వెంటనే ఎంపీడీవోకు




సమర్పించాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద కూలీలకు తగిన పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడి బాలకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి,ఏపీవో శ్యామల, డి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మున్సిపల్ పరిధిలో శానిటేషన్, స్ట్రీట్ లైట్లు, మంచినీటి సరఫరా మెరుగ్గా ఉండాలని అందుకోసం ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు చెబితే పరిష్కరించే బాధ్యత తనదేనని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ దత్తసాయి మందిరంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన వార్డు అధికారులతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపల్ జెసిబి రిపేరులో ఉన్నందున తన సొంత జెసిబి అందుబాటులో ఉందని వార్డులో ఎలాంటి పనులు ఉన్నా దానితో చేయించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వార్డు అధికారులంతా యంగ్ స్టార్స్ ఉన్నారని ఎలాంటి సమస్య ఉన్న భయపడకుండా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జమ్మిగడ్డ 20వ వార్డు కౌన్సిలర్ చెంచల మణిలతతోపాటు వార్డు అధికారి కిరణ్‌లు వార్డులో మేజర్ డ్రైనేజీ కాలువలో చెత్త పేరుకుపోయి కాలువలు సాఫీగా పోవడం లేదని చెప్పడంతో వెంటనే తన జెసిబిని పంపిస్తానని సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు. సమస్య పరిష్కారానికి తాను సొంతంగా అయినా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి మందిరం కమిటి అధ్యక్షుడు యర్లగడ్డ రవీంద్రబాబు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, యువ నాయకులు చెంచల నిఖిల్ నాయుడు, నాయకులు రాచకొండ శ్రీనివాస్, నాగరాజు, సతీష్ ఉన్నారు.

## మాతృభాషల ఔన్నత్యాన్ని కాపాడాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** భాషల మనుగడతోనే జాతుల మనుగడ ముడిపడి ఉంటుందని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య పేర్కొన్నారు.శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కళాశాలలో తెలుగు,ఇంగ్లీష్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థి గోష్టి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్య భాషల ప్రభావంతో ఆదివాసి, ప్రాంతీయ భాషలు క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. మాతృభాషల ప్రాముఖ్యతపై విద్యార్థులు సమర్పించిన గోష్ఠీ పత్రాలలో ఉత్తమంగా నిలిచిన ఆరుగురికి బెల్లిసాయిలు



స్మారక ప్రతిభా పారితోషికం'ను అందజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు,ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాస చారి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గేట్ ఎంట్రీకి ఆధార్, ఫోన్ నంబర్ తప్పనిసరి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకొనుటకు వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే ముందు గేట్ ఎంట్రీ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఆధార్, ఫోన్ నంబర్లను మార్కెట్ యార్డుకు తప్పనిసరిగా తీసుకొని రావాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుండి ఇనామ్ 2.0 నూతన సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం ప్రారంభించనున్నందున మార్పులు చేయనైందని చెప్పారు. ఆధార్, ఫోన్ నంబర్ తీసుకొని రానిచో రైతుల సరుకులు అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ లేదన్నారు. దీనిని రైతులు గమనంలో ఉంచుకోవాలన్నారు.

## ఉచిత పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం కొండ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన శ్రీక్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో 'ఆల్ ఇన్ వన్ బిట్ బ్యాంక్' పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యుగంధర్, యాదగిరి, శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుంటూరు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగల్ అశోక్, అధ్యాపకులు చిన్నానాయక్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





## వాసవి వనితా క్లబ్‌ల సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వాసవి వనితా క్లబ్‌లు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో ఉంటాయని, వారి సేవలు అభినందనీయమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం విద్యానగర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు లక్కవరపు పద్మజ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందించడానికి మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ కార్యదర్శి కక్కిరేణి అనిత, కోశాధికారి బెలిదె లక్ష్మి , జూలకంటి నాగరాజు, కలకోట అనిత, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద విష కౌగిలి నుంచి కేంద్రం బయటకు రావాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** అమెరికా సామ్రాజ్యవాద విష కౌగిలిలో నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బయటకు రావాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో రెడ్ బుక్ డే సందర్భంగా అమెరికన్ సామ్రాజ్యవాదం అనే పుస్తకాన్ని సిపిఎం నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్ రచించిన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" ప్రచురణతో ప్రపంచ రాజకీయ, సామాజిక ఆలోచనల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,బొజ్జ చిన్నవెంకులు,అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫిబ్రవరి 23న ఆశ వర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లటానికి అనుమతి ఇవ్వాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, రేణుక, జ్యోతి, అండాలు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/నకిరేకల్:** మండలంలోని మనిమద్దే ఎక్స్ రోడ్డువద్దనున్న హిమబిందు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది 1995/2005 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను జ్ఞప్తికి చేసుకున్నారు.అనంతరం తమకు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర శంభులింగారెడ్డి,ఉపాధ్యాయులు ఎర్ర పద్మ, కంచర్ల సుజాత, శివరాత్రి భిక్షం, తండు కృష్ణ ,మాధు సైదులు,కత్తుల మల్లయ్య,రమేష్, దుగ్యాల సతీష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాలలో బెల్టు షాపులు , నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/చండూరు /గట్టుప్పలః** గ్రామాలలో ఎప్పుడైన , ఎక్కడైన బెల్టు షాపులు , నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గట్టుప్పల ఎస్ఐ సంజీవ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించిన,నాటు సారా తయారు చేసిన ఉపేక్షించేది లేదని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ,ట్రాఫిక్ నిబంధలకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై అసభ్య పదజాలం వాడిన చేయి చేసుకొని దాడి చేసిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతందని ఎస్ఐ సంజీవరెడ్డి అన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసకుకోవాలి

**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వార ఆదివారం మునుగోడులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో వచ్చి కంటి సమస్యలను పరిష్కరించుకోవాని తెలిపారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు పైబడిన వారు కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని అన్నారు. నేటి ఉదయం 9 గంటల నుండి డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఇట్టి అవకాశాన్ని చండూరు మండల ,పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని యంపి యుపిఎస్ కొండాపురం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోవ్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమతోటి విద్యార్థులకు విద్యాబోదన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ గిరి కారుణాకర్ గౌడ్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఊట్కూరి సుధాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు , ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య, ఉపాధ్యాయులు భద్రయ్య , భగవంతం రెడ్డి, పావని, అరుణ, సునీత, యాదమ్మ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/నకిరేకల్** : పట్టణంలోని బాబాసాహెబ్ గూడెం గ్రామానికి చెందిన సింగం వెంకన్న యాదవ్ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస చారి,నగేష్,సైదులు,మహేష్, సురేష్, వెంకటేష్ తదితరు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మక శక్తిని మెరుగుపరచాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** విద్యార్థులలో సృజనాత్మక శక్తిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని, దాని ద్వారా చక్కని సమాజం నిర్మితమయ్యే అవకాశం ఉంటుందని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతారమేష్ అన్నారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో పేరేంట్స్ కోసం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థికి విద్యతో పాటు వారిలో ఉండే ఇతర నైపుణ్యాలను వెలికితీసేలా ప్రయత్నించాలన్నారు. విద్యార్థులకు ఆట, పాటలతో పాటు కళలు, సాంఘీక బాధ్యతలు లాంటి విషయాలలో శిక్షణ ఇవ్వాలన్నారు. నూతన సాంకేతిక విజానం కారణంగా పిల్లలు, యువత చెడుదారులు పట్టకుండా చూసుకోవాలని గీత సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి , పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, ఎస్ జ్యోతి, కె మౌనిక, ఆసియా, సంపూర్ణ, ఎన్ లింగ స్వామి, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**ప్రజాపక్షం/వేములపల్లి**: 15 రోజులుగా యూరియా అంధక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు రోడ్డెక్కిన ఘటన శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కేంద్రం వద్ద చోటుచేసుకుంది,రైతులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం యూరియా కోసం ఏర్పాటుచేసిన యాప్ రైతులను తికమక పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు,చేతికి వచ్చిన పంట యూరియా లేక ఎండిపోతుందని 15 రోజులుగా యూరియా కొనుగోలు కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఒక్క బస్తా యూరియా కూడా దొరకలేదని వాపోయారు,11 గంటలకు ఆన్లైన్ ఓపెన్ అవుతుందని రైతులను మభ్యపెట్టి 12 అయినా కూడా ఓపెన్ కాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పాత విధానాన్ని అమలు చేయాలని ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని అద్దంకి నార్కెట్పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు వ్యవసాయ అధికారులు కిషన్ నాయక్, ఏఈఓ నితిన్ నాయక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సర్దిచెప్పి శాంతింపజేశారు.

# విద్యార్థులు ప్రతిభను కనబర్చాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులు సైన్స్‌పై యిర్ పట్ల అవగాహన పెంచుకొని తమ ప్రతిభను కనబర్చాలని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాల ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు అనేక రకాల విజ్ఞాన సంబంధిత పరికరాలతో ఏర్పాటు చేసిన మోడల్స్ పలువురిని ఆకర్షించాయి. విద్యార్థుల్లో విజ్ఞాన పరిజ్ఞానం అభివృద్ధి జరుగుతుందని, విజ్ఞానాన్ని వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో గ్రీన్ ఉడ్ పాఠశాల ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలూరు మాద్రెడ్డి, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్, ఫ్లోర్ లీడర్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, దొంతిరెడ్డి పద్మ, యరగాని సుష్మా మురళి, వల్లపుదాసు కృష్ణ, డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపాల్ రాజరెడ్డి, కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ఎస్‌సి విద్యార్థిని, విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద 202627 విద్యా సంవత్సరానికి 1వ తరగతి (డేస్కాలర్), 5వ తరగతి నందు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించుటకు గాను ఆసక్తి గల సూర్యాపేట జిల్లా పరిధిలోని ప్రైవేటు/కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రైవేటు/కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈనెల 25లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పాఠశాల ప్రారంభం నుండి ప్రభుత్వం గుర్తింపు పొంది ఉండాలని, గత (5) సంవత్సరముల నుండి 7వ తరగతి యందు, 10వ తరగతి యందు 90 శాతంకు పైన ఉత్తీర్ణులు అయి ఉండాలి, అందులో 50శాతం మొదటి తరగతి యందు ఉత్తీర్ణత కలిగి ఉండాలని, పాఠశాలలో అన్ని వసతులు, మౌళిక సదుపాయాలు కలిగి ఉండాలని, పాఠశాలల యాజమాన్యం వారి యొక్క ఫీజుల వివరములు, పాఠశాలలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ నియమావళి ప్రకారం ఉండాలని, పాఠశాలకు సొంత భవనంతో పాటు ఆట స్థలం కూడా కలిగి ఉండాలని, పాఠశాలలో డే స్కాలర్, హాస్టల్ (బాలుర/బాలికలకు వేరు వేరుగా) ఉండాలని అటువంటి వారే అర్హులని పేర్కొన్నారు.

## హుజూర్‌నగర్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్ లను 16 వార్డు మాజీ కౌన్సిలర్ కారింగుల విజయ వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో వారిని పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా విజయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 16వ వార్డుపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్దిలో అగ్రగామిగా నిలపాలని కోరారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ కౌన్సిలరర్త పాటుగానే మాజీ కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ వార్డుల అభివృద్ధి విషయంలో సముచిత స్థానం తమకు లభిస్తుందని భరోసా ఇచ్చారు. కుక్కడపు మహేష్‌గౌడ్, చామకూరి శ్రీధర్, కుక్కడపు నర్సింహరావు, నక్క నరేష్, నక్క బాలకృష్ణ, బత్తిని వీరప్రసాద్, కారింగుల వినోద్, ఆకుల వినోద్ పాల్గొన్నారు.



## 24న ఉద్యోగాల కోసం జాబ్ మేళా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : నల్లగొండ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ తెలిపారు. 24న ఉదయం 10.30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఐటి ఐ క్యాంపస్, నల్లగొండలో ఈమేళా జరుగుతుందన్నారు.జిల్లా,హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పలు ప్రైవేట్ కంపెనీలు ఈజాబ్ మేళాలో పాల్గొననున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుండి రూ.25వేల వరకు వేతనం అందించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు అర్హతగా ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి ఉండాలి. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తీసుకువచ్చి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరుకావాలని అధికారులు సూచించారు.మరిన్ని వివరాలకు ఫోన్ నం. 7893420435 ను సంప్రదించాలని కోరారు.

## 27 వరకు చేయూత ఆసరా పింఛన్ల పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ** : జిల్లాలోని తెలంగాణ ఆసరా పింఛన్ దారులకు ఈనెల 27వ తేదీ వరకు పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్లు బట్వాడా చేయనున్నట్లు జిల్లా గ్రామాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన వృద్ధాప్య, వితంతు,వికలాంగులు,కల్లుగీతి కార్మికులు, ఇతర ఒంటరి మహిళా పింఛన్ దారులు తమ పింఛన్ పొందాలని సూచించారు.పింఛన్ మొత్తాన్ని నేరుగా సంబంధిత పోస్టల్ శాఖ సిబ్బంది వారి వద్దకే పంపిణీ చేస్తారని,మధ్యవర్తులు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు.పింఛన్ పొందడానికి ఎటువంటి నామినీ చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పింఛన్ మొత్తానికి అదనంగా రూ.16 సహా ఎలాంటి రుసుములు చెల్లించవద్దని హెచ్చరించారు.ఎవరైనా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రైతులందరూ క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా హాజరుకావాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : రెవెన్యూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించే సమయంలో రైతులందరూ క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా హాజరు కావాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణరెడ్డి అన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణ రెడ్డి మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గ్రామకంటం భూములను రీ సర్వే జరిపి ప్రతి భూ కమతమునకు భూధార్ నెంబర్ కేటాయించబతుందన్నారు. అందువలన భవిష్యత్ లో సరిహద్దు తగాదాలు రాకుండా నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం జరగబోయే ప్రతీ భూలావాదేవీకి స్పష్టమైన సబ్ డివిజన్ ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.లలిత, తహశీల్దార్ అంజి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పాలనాదికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అన్నారు. శనివారం గరిడేపల్లి గ్రామంలో ప్రజలకు నిత్యం వాటర్ సరఫరా చేసే వాటర్ ట్యాంక్‌ను గ్రామ సిబ్బందితో శుభ్రం చేయించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూలిపోయిన ప్రహరిగోడను పరిశీలించారు. త్వరలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించి మరమ్మతులు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రాధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వెంకటేశంకు నివాళులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని పన్నాల గూడె నికి చెందిన గీత కార్మికుడు,కొండ వెంకటేశం గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కాలుజారి కింద పడి మృతి చెందాడు. మృతదేహానికి శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధైద రవీందర్, పన్నాల రాఘవరెడ్డి, పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు.

## ఎస్పి అక్షాంష్ యాదవ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాంష్ యాదవ్‌ని భువనగిరి నూతన మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి, శాలువా కప్పి సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని అందుకు పట్టణ ప్రజలు సహకరించే విధంగా చొరవ చూపాలని చైర్మన్‌ను కోరారు.

## గ్రామ సమగ్రాభివృద్ధికి పాటుపడుదాం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అందరం కలిసి పాటుపడుదా మని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. శని వారం మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచా యితీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామస భను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీ లకు అతీతంగా గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ గ్రామసభలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సభలో పాఠశాల హెచ్ఎం నీరజ, గ్రామ ఉపసర్పంచ్ లింగంపల్లి రవీం దర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, పుష్పలత, నర్సింహ్మ, మాగి మీనాక్షి, మద్రి లతీఫ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/నూతనకల్ : మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న తండ్రి బుచ్చయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం తుంగతుర్తి మాజీ శాసనస భ్యులు గాదరి కిషోర్ కుమార్ మిర్యాల గ్రామంలోని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో నూతనకల్, మద్దిరాల మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ఎస్ఏ రజాక్, మరిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బత్తుల సాయిల్ గౌడ్, జక్కి పరమేష్, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ వింటర్ క్యాంప్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో భువనగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి డిగ్రీ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్ 2 వింటర్ స్పెషల్ క్యాంప్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు. అందులో భాగంగా దత్తాయిపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోకి వెళ్లే రోడ్డు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించి, చెత్తను తీసి పాఠశాల పరిసరాలు, రోడ్డుకిరువైపులా శుభ్రంగా తయారు చేశారు. చాలా రోజులనుంచి వాడుకలో లేని బస్టాండ్‌ను శుభ్రం చేసి ప్రయాణికులకు సౌకర్యవంతంగా మార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణా కర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజ్, ఉపసర్పంచ్ జిట్ట బాలకృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు, నాయకులు దేవరుప్పల మల్లేష్, దాన బోయిన పోచయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంట లను గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా మండలంలో ఉష్ణోగ్రతలు పెరిగి, భూగర్భ జలాలు అడుగంటు తున్న నేపథ్యంలో చెరువులను, కుంటలను గోదావరి జలాలతో నింపడం ద్వారా రైతుల సాగుకు ఎటు వంటి ఇబ్బంది కలుగకుండా పంటలు అనుకున్న సమాయానికి చేతికి వస్తాయని ఆయన అన్నారు. దేవాదుల కాల్వ మరమత్తు పనుల కోసం రూ. 650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన భూసేకరణ, కాలువల నిర్మాణం, తూములకు షటర్లు, కంపచెట్ల తొలగింపు పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మండల రైతాంగానికి పెనుశాపంగా మారిందని, నీటి పారుదల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కల్తీ యూరియాని కట్టడి చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రైతులకు యూరియాను యాప్ ద్వారా కాకుండా వ్యవసాయ సహకార సంఘం ద్వారానే ఇవ్వాలని సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యాప్ ద్వారా యూరి యాని బుక్ చేసుకోవాలనే నిబంధన పెట్టడం ద్వారా రైతులకు యూరియా లేటుగా అందడం మూలంగా యాప్‌లో బుక్ చేసి ప్రైవేట్ ఏజెన్సీలలో తీసుకోవడం వల్ల ప్రైవేట్ ఏజెన్సీ వారు ఏ యూరియా అమ్ముతు న్నారో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అటు పంటకు యూరియా వేసే టైం అయిపోతుందని, ఎక్కడ దొరికితే అక్కడ తీసుకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సకాలంలో యూరియాని యాప్ ద్వారా కాకుండా అగ్రికల్చర్ సహకార సంఘం ద్వారానే నేరుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా సప్లై చేసే ప్రైవేట్ ఏజెన్సీలని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను కోరారు.

# అట్టహాసంగా ప్రారంభమయిన హజ్రత్ అబ్బాస్ ఉరుసు



**ప్రజాపక్షం/చింతపల్లి :** మరో జాన్‌పహాడ్ దర్గాగా పేరుగాంచిన హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ 57వ గంధం ఉరుసు ఉత్సవాలు వేలాది భక్తుల నడుమ భక్తి శ్రద్ధలతో ఎంతో వైభ వంగా ప్రారంభమయ్యాయి. దర్గా ముత్వల్లి జనాబ్ మహమ్మద్ చాంద్ పాషా చేత గంధం ఒంటెపై భక్త జన సందోహముతో ఊరరేగింపుగా వెళ్ళి తెల్లవారు జామున స్వామికి సమర్పించడం జరిగింది. బ్రహ్మాం డమైన సాంస్కృతిక కార్యక్రమాల మధ్య, విద్యుత్ కాంతుల నడుమ ప్రారంభమయిన ఉరుసు వేడుకలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. 75 అడు గుల ఎత్తులో ఎలక్ట్రిక్ ఫోకసింగ్‌తో నిర్మించిన మక్క మదీన బొమ్మ భక్తులను ఎంతగానో అలరిస్తుంది. కుల మతాలకు అతీతంగా నిర్వహించే ఉరుసు ఉత్స వాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వతం చేయాలని దర్గా కమిటీ కోరింది. 2వ తేది ఆది వారం భారీ ఎత్తున దర్గా భక్త బృందం చేత 41వ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు రమేష్‌రాజా, ఎండి జానీ మియ, తాళ్ల కృష్ణ, అబ్బయ్య, కృష్ణ, యూసుఫ్‌పాషా, రామదాసు, సయ్యద్ పాషా తెలిపారు.

## కాటమయ్య రక్ష కవచ కిట్టుపై శిక్షణ



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద బిసి వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గౌడ వృత్తిదారులకు కాటమయ్య రక్షా కవచ్ కిట్ గురించి శిక్షణ అందించారు. ఈ ట్రైనింగ్‌లో తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు జారిక్రిందపడి మరణించకుండా శాశ్వత అంగవై కల్యం మొదలగు ప్రమాదాలు జరగకుండా ట్రైనింగ్ ఇచ్చి వారికి కాటమయ్య రక్షణ కవచ్ కిట్లను అంద జేస్తామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ బెనర్జీ, సిబ్బంది అనిల్, నర్మదా, బిసి వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఉపేందర్ రెడ్డి, వంశీ, గౌడ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 23న మిర్యాలగూడ నియోజ కవర్గంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని విజయవంతం చేయాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొర్ర నాగునాయక్, రవితేజనాయక్‌లు కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎఫ్‌సిఐలో హమాలీలకు సేవాలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రాలు అందించి కార్యక్ర మానికి హాజరు కావాలని కోరారు. అత్యంత వైభవంగా నిర్వహించ బడే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొనాలని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు. గిరిజన వేషధారణ, డప్పు వాయి ద్యాలు, కోలాట బృందాలతో ఎంపీడీవో కార్యాలయం నుంచి బంజారా భవనం వరకు పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు దాస్యనా యక్, భాస్కర్‌నాయక్, బాలాజీనాయక్, విజయ్‌నాయక్, బాలనా యక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రైస్ మిల్లర్స్ పాత్ర ఎంతో క్రియాశీలకమైందని పట్టణ అభివృద్ధి, వ్యాపారాభివృద్ధి మాత్రమే కాదు సామాజిక బాధ్యతతో కూడిన విద్యార్థుల భవిష్య త్తును కూడా తీర్చిదిద్దుతామని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాల గూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కెవి ఎం డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం విభాగంలో నిర్వహించిన క్వాంటిటేటివ్ టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే జాతీయ వర్క్ షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్య క్రమంలో వర్క్ షాప్ నిర్వాహకుడు గుమ్మడి నరేష్, ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, సౌందర్య జోసెఫ్, బాల భాస్కర్, దయానందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 171 సైకిళ్ల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 171 మంది విద్యార్థులకు సివిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన పాఠశాల 1996/97 పూర్వ విద్యార్థి మారం గోపాల్ రెడ్డి సైకిళ్లను బహూక రించారు. వీటి ధర సుమారు 13 లక్షల రూపాయలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, వెంకటేశం , డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారి, అంజిబాబు, శ్రీను, వేణు , పాలకూరి శ్రీను , సుధీర్ బాబు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యూరియా యాప్‌ను రద్దు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగి దండ పిచ్చి రెడ్డి కోరారు. యూరియా పొందేందుకు రూపొందించిన యాప్ అన్నదాతలకు అగచాట్లకు గురి చేస్తుందన్నారు. యాప్ ద్వారా యూరియా పొందడం కష్టతరంగా మారిందన్నారు. యాప్ ద్వారా యూరియా బస్తాలను పొందేందుకు సుదూరం ప్రయాణించాల్సి వస్తుందని, రవాణా ఖర్చులు రైతులకు అదనపు భారంగా మారా యన్నారు. ఆయన వెంట రైతులు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, శివరాంరెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## రజకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాగర్ కర్నూల్ జిల్లాలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజకులపై దాడి చేసిన అగ్రకులాల వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అగ్రకులాలకు చెందిన వారు అడ్డుకోని దాడి చేసి ఆమె కొడుకు గణేష్ కొడల్ని కూతురిని బూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప పై దాడి చేయడంతో తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఛైర్‌పర్సన్ దంపతులకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలు దంపతులను బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ డివిజన్ కన్వీనర్ గాదగోని మహేష్ గౌడ్ మాట్లాడుతూ జనరల్ మహిళకు రిజర్వ్ అయిన ఛైర్మన్ పదవిని బీసీలకు కేటాయించడం హర్షణీయమన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేణు, నాగేందర్, నిరంజన్, శ్రీనివాస్, గణేష్, మహేష్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

ఫోటోః 21 యాదాద్రి 12

అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు...

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** అంతర్జాతీయ వేదికలపై దేశ గౌరవ అధికారి కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించినందుకు ఆలేరు నియోజకవర్గంలోని బిజెపి నాయకులను అక్రమంగా రెస్ట్ చేయడానికి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ తీవ్రంగా ఖండించారు.

## ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి సోదరి అనూష వివాహం ఈనెల 25 తేదీన హయత్ నగర్‌లోని విఆర్‌సి కన్వెన్షన్ హాల్లో వివాహం జరుగనుండగ ఆహ్వాన పత్రికను ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డికి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డితో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పెద్దమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లిలోని మత్స్య పరిశ్రమ సంఘం అధ్యక్షులు జింకల బసవయ్య దేవాలయం చైర్మన్ చింతల రామచంద్ర ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఉత్సవ కమిటీనీ శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెక్క సాయి ప్రకాష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కోసిన వీరేష్ ముదిరాజ్, కోశాధికారిగా జింకల జయసూర్య, సభ్యులుగా శ్రీకాంత్, మణి, శివ, దేవేందర్, శ్రవణ్, అనిల్, సురేందర్, మహేష్, వేణు, అరవింద్, సతీష్‌లను ఎన్నుకున్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల దాసరి నెమలి పూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ పద్మావతి శ్రీనివాసుల వారి కళ్యాణ మహోత్సవం శనివారం కన్నుల పండుగగా జరిగింది. మేళా తాళాలతో, భజన కీర్తనలతో, వేద మంత్రాల నడుమ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. గ్రామంలోని పుర వీధుల గుండా ఆలయ కమిటి సభ్యులు ప్రజలు కోలాట బృందాల నడుమ ప్రతి గపడకు స్వామివారి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం అందజేశారు. గ్రామంతో పాటు ఇతర సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గంగిడి కొండల్‌రెడ్డి, గంగిడి నరేందర్‌రెడ్డి, బాలయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఈశ్వరయ్య, రామచంద్రయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, సర్పంచ్ రఫియా బషీర్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్ల పైలట్ ప్రాజెక్ట్ ఎంపికపై ధన్యవాదాలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి భూరి సర్వే కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం చందుపట్లను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం చందుపట్ల గ్రామంలో ప్రభుత్వ అధికారులు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, భువనగిరి ఎంఆర్‌ఓ అంజిరెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, ఈ భూ సర్వే కార్యక్రమం గురించి రైతులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి, చిన్నం వెంకటేష్, మాజీ ఎంపిటీసీ మాయ బాల నరసింహ, కూర్మ గౌరై కాపర్ల సహకార సంఘం అధ్యక్షులు చిన్న బాలేశ్వర్, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం, దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'స్కిల్‌స్ప్రింట్ 2.0' పేరుతో నిర్వహించిన 24 గంటల సుదీర్ఘ హ్యాకథాన్ శనివారం ఘనంగా నిర్వహించారు. సీఎస్ఈ, ఏసీఎస్ఈ డిపార్ట్మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హ్యాకథాన్ శుక్రవారం ఉ గం 9లకు ప్రారంభమై.. శనివారం ఉ గం 9ల వరకు నిరంతరాయంగా కొనసాగింది. ప్రధానంగా 'సస్టైనబిలిటీ, ఎన్విరాన్మెంట్' అంశంపై విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. తమ మేధస్సుకు పదును పెట్టి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే సాఫ్ట్వేర్, హార్డ్వేర్ పరిష్కారాలను రూపొందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను గ్లోబల్ డేటా కంపెనీకి చెందిన డెవలప్మెంట్ మేనేజర్ శివ కుమార్ బొమ్మి, ప్రాక్టీస్ హెడ్ శీరం నాగేశ్వర రావులు 'టెర్మినల్ ఎవాల్యూయేటర్స్'గా వ్యవహరించి నిశితంగా పరిశీలించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, హెచ్ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రియాశీలకంగా పని చేస్తే ప్రజలు ఆశీర్వదిస్తారు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిత్యం ప్రజల్లో ఉంటూ క్రియాశీలకంగా పని చేస్తే ప్రజలు ఆశీర్వదించి విజయాన్ని కట్టబెడతారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామ శాఖ పార్టీ కార్యకర్తలతో అన్నారు. పోచంపల్లి మండలం రామలింగంపల్లిలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మండల నర్సింహా, మాజీ గ్రామ శాఖ బంటు గణేష్, మండల కొండల్ అర్వపల్లి మల్లయ్య, చందు నాయక్, నేనావత్ సునీత శ్రీశైలం, బంటు లింగస్వామి, మండల గణేష్, రామావత్ అనిత రమేష్, రామావత్ రవి, లకావత్ వంశీ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుర్కపల్లి మండలంలోని గ్రామాల్లో నూతనముగా ఎన్నికైన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు నిర్వహించిన మొదటి విడత శిక్షణ తరగతులు ముగిశాయని ఎంపీడీఓ గీతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులకు ట్రైనింగ్ సర్టిఫికెట్ అందచేశారు. 23వ తేది నుండి 27 వరకు మిగతా గ్రామాల 132 మంది సభ్యులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ యండి అల్తాఫ్, యం.సాయికుమార్, పవన్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీలు సైతం భక్త జన సేవలో

**ప్రజాపక్షం/డిండి;** మేము సైతం భక్తజన సేవలో పాల్గొంటామని భక్తుల అవసరాలు తీర్చేందుకు కులమతాలకతీతంగా ముందుంటామని సహకారం అందిస్తామని డిండి మండలంలోని దాసరి నెమలిపూర్ మజీద్ ఈ ఫెర్దోజ్ కమిటి ముస్లీం, మైనార్టీలు నిరూపించారు. శనివారం నిర్వహించిన శ్రీ పద్మావతి సమేత శ్రీనివాసుని కళ్యాణం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి శ్రీనివాసుని కళ్యాణానికి వచ్చే భక్తులు, గ్రామ పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చారు. ఈకార్యక్రమంలో మజీద్ ఈ ఫిర్దోజ్ కమిటి సభ్యులు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, నిరంజన్, చాంద్ పాషా, సోహెబ్, యాకూబ్, నజీర్, పాల బషీర్, నజీరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే ప్రశాంతత



**ప్రజాపక్షం/డిండి;** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, భగవంతుని పట్ల ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కలియుగ శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. శనివారం దాసరినెమలిపూర్ గ్రామంలో జరుగుతున్న బ్రహోత్స వాల్లో భాగంగా పద్మావతి శ్రీనివాసుల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఫియా బసీర్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ పాల్గొన్నారు.

## సబ్ కమిటీ ఏర్పాటుకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీని ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, ఉద్యమకారులను గుర్తించడానికి నెల రోజుల్లో సబ్ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి మహేష్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్‌లకు తెలంగాణ ఉద్యమకారుల ద్వారా బొడ్డుపల్లి లింగయ్య వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, గత కొన్ని సంవత్సరాల నుండి గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కాంగ్రెస్ ప్రభుత్వం వలన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బొడ్డుపల్లి లింగయ్య రామన్నపేట విలేకరుల సమావేశంలో వారికి హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేటలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ డా.పనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ మన మాతృభాష అయినా తెలుగును కాపాడుకున్నప్పుడే మన దేశం మనుగడను కాపాడుకోగలమని తీయనైన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని దీనికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.శ్రీదేవి, చేపూరి సతీష్ కుమార్, లింగస్వామి, సునీల్ కుమార్, శివకుమార్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

